# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం | 24 | మార్చి | 2025 | పేజీలు: 4







## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి

# గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



### ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జుపటేల్ నూతన గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం

**సిరికొండ మార్చి 23, (ప్రజాజ్యోతి)** మారుమూల గ్రామాల అభివృ ద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ పేర్కొన్నారు. సిరికొండ మండలంలోని రిమ్మ గ్రామంలో నూతనంగా నిర్మించి న గ్రామపంచాయతీ కార్యాల యాన్ని ఖానాపూర్ నియోజక వర్గ శాసనసభ్యులు వెడ్మ బొ జ్జు పటేల్ ఆదివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం పేదల సంక్షేమానికి పెద్దపీ ట వేస్తూనే గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేం దుకు ప్రత్యేక కృషి చేస్తోంద న్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశల వారీగా ప రి ష్కరించేందుకు పటిష్ట చర్య లు చేపడుతున్నామని పేర్కొ న్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. పట్టణాలకు, నగరాలకు గ్రామా లే పట్టుకొమ్మలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







### రైతులకు ఇబ్బందులు కలగకుండా

# దశలవారీగా పానాదీ రోడ్ల నిర్మాణం


### బైంసాలో పశువైద్యశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 23, (ప్రజా జ్యోతి)** గత పది సంవత్సరాల కాలం లో నియోజకవర్గంలో పంట పొలాలకు వెళ్లే రహదారుల ని ర్మాణానికి అప్పటి పాలకులు నిధులు మంజూరు చేయక పో వడంతో, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ముధోల్ ఎ మ్మెల్యే పవార్ రామరావ్ పటే ల్ అన్నారు. ఆదివారం బైంసా పట్టణంలోని కిసాన్ గల్లీలో 25 లక్షల రూపాయల నిధు లతో నిర్మించిన పశు వైద్యశా ల భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. ప్రస్తుతం రైతులు ట్రాక్ట ర్లు వాడుతున్న తరుణంలో పొ లాలకు వెళ్లడానికి పానాదీ రోడ్ల నిర్మాణం అవసరమన్నా రు. ఈ విషయంలో బి జె ఎల్ పి శాసనసభాపక్ష ఉపనేత పాయల శంకర్ అసెంబ్లీలో ప్రభు త్వం దృష్టికి తేవడం జరిగింద ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించార న్నారు. అదేవిధంగా గత శుక్ర వారం బిజెపి శాసనసభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలవడం జరిగిందని, ఉపాధి హామీ పథకం కింద ఈ రోడ్ల ని ర్మాణం మహారాష్ట్రలో జరిగిన విధంగా జరగాలని సూచించ డం జరిగిందన్నారు. వెంటనే సీఎం అధికారులను ఆదేశిం చ డం జరిగిందని చెప్పారు. ప్రస్తు త ప్రభుత్వం ఉపాధి హామీ ప థకం కింద పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యం లో పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మా ణం చేపట్టడానికి పూనుకుంద న్నారు. అదేవిధంగా పశు వై ద్యాధికారి విఠల్ పనితీరును అభినందించి, శాలువాతో స త్కరించారు. వచ్చే సంవత్స రం ఇక్కడే పది లక్షల రూపాయలతో రైతు శిక్షణా కేంద్రం కో సం భవనాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. కుబీర్, బాసర, క ల్లూర్ లో పశు వైద్యశాల భవ నాల నిర్మాణానికి త్వరలో ని ధులు మంజూరు చేస్తానని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృ ష్టికి తీసుకెళ్తానన్నారు. అదేవి ధంగా మాజీ మున్సిపల్

..మిగతా 2లో

## అధికారుల నిర్లక్ష్యం, తాగునీరు కోసం కాలనీవాసులకు ఇబ్బందులు

కడెం, మార్చి 23 (ప్రజా జ్యోతి): ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం, నిర్మల్ జిల్లా కలెక్టర్ వేసవి కాలంలో ప్రజలకి తాగు నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు,పంచాయతీ సెక్రటరీలకు సూచిస్తుంటే, కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో అందుకు విరుద్ధంగా గ్రామ పంచాయతీ సిబ్బంది నడుచుకుంటున్నారు. విషయంలోకి వెళితే లింగాపూర్ గ్రామంలోని ఇందిరానగర్ కాలనీలో చేతి పంపు సరిగా పనిచేయక సుమారుగా నెల రోజులు గడుస్తున్న, పంచాయతీ సిబ్బంది చేతి పంపును బాగు చేయించకపోవడంతో సుమారుగా 30 కి పైన కుటుంబాలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు.కాలనీ వాసులు ఎన్ని సార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా, పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు అంటున్నారు. చేతి పంపు చైన్ సరిగా లేకపోవడంతో నీరు తోడ లేని పరిస్థితి నెలకొంది అని కాలని వాసులు అంటున్నారు. వేసవి కాలం కావడంతో నీటి ఇబ్బంది తీవ్రం ఔతుంది అని , పంచాయతీ సిబ్బంది, అధికారులు స్పందించి కాలనిలో నీటి సమస్యను తొలగించాలని వారు కోరుతున్నారు.






## సమతా సైనిక్‌దళ్ ఆధ్వర్యంలో మహాబోధి బుద్ధ విహార్ ముక్తి ఉద్యమ ప్రచారం

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 23, (ప్రజాజ్యోతి)** సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యం లో గతంలో నడుస్తున్న మ హా బోధి బుద్ధ విహార్ ముక్తి ఉద్య మం ను మరింత బలపరచడా నికి ఆదివారం జిల్లాలోని తో స మావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ జిల్లా సం ఘటకుడురమకాంత్ కాంబ్లే మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం లోని బోధ్గయా జిల్లాలో ఉన్న మహాబోధి బుద్ధ విహార్ స్వా తంత్ర్యం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. మే నెలలో బుద్ధ పూ ర్ణిమా రోజున ఆదిలాబాద్ నుం డి అధిక సంఖ్యలో మహిళ లు, పురుషులు బీహార్ కు వెళ్లి ఉద్యమంలో భాగం కావాలని కోరారు. ఉద్యమానికి చారిత్రక నేపథ్యం ఈ ఉద్యమం గత మూడు శతాబ్దాలు గా సాగు తోందని మొదటి సారిగా దమ్మ పాల్ దీనిని నడిపారని, తర్వా త 1995లో నాగార్జున సురైస సాయి నాయక త్వంలోకి వ చ్చారని అన్నారు. ప్రస్తుతం ఆ ల్ ఇండియా బౌద్ధ ఫోరం అధ్య క్షుడు లామా మార్గదర్శకత్వం లో ఉద్యమం కొన సాగుతోంద ని అన్నారు. ఈ సమావేశంలో ప్రతినిధులు, ఇప్పుడు సాధిం చకపోతే ఎప్పుడూ సాధించలే మని అన్నారు. అందరూ ఏక మై ఈ ఉద్యమాన్ని విజయవం తం చేయాలని పిలుపు ఇచ్చా రు.

### అంబేద్కర్ సూత్రాల ప్రాధాన్య త

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్క ర్ రాజ్యాంగ బద్ధమైన రిజ ర్వే షన్ల ద్వారా లభ్యమైన ప్రయో జనాలను పొందిన ప్రతి ఒక్క రూ ఈ ఉద్యమానికి సహాయ పడాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ లోని అన్ని బౌద్ధ సంఘాలు, ఉపాస కులతో అతి త్వరలో మరో స మావేశం ఏర్పాటు చేయనున్న ట్లు తెలిపారు.ఈసమావేశంలో ప్రముఖులుసమతా సైనిక్ దళ్ కేంద్ర కార్యదర్శి రవిచంద్ర జా భాడే,తెలంగాణ ప్రచారకులు విశ్వ భూషణ్ వాఘ్మారే, శిక్ష ణాధికారి సత్యపాల్ వాఘ్మారే విశాల్ కలం కార్, జైపాల్ భాలే రావు, దనశ్రీ, మైత్రి సంఘ్ జి ల్లా అధ్యక్షుడు సత్య వాన్ చి క్కటే, తుకారాం జీవనే,అరుణ్ జాదవ్,బామ్సేఫ్ నాయకులు గణేష్ మేకానే, మాతా రమా యి, అంబేద్కర్ సంఘ్ నుండి దాయశీలహుకే, పుష్పలత జాడే, సీమావకోడే, నిలాబా యి దుండె మేడం ప్రతిభ తది తరులు పాల్గొన్నారు. ఈ స మావేశం ద్వారా ఉద్యమానికి సామాజిక, రాజకీయ మద్దతు సమీకరించబడుతుందని నా యకులు ఆశావాదులు పేర్కొ న్నారు.

# కొమురం భీమ్ జాతీయ పురస్కార కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ నగేష్





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 23, (ప్రజాజ్యోతి)** ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ ఆదివా రం ఆసిఫాబాద్ లోని ప్రేమల గార్డెన్ లో ఆదివాసి సంస్కృతి క పరిషత్ ఓం సాయి తేజ ఆ ర్ట్స్ సంయుక్తంగా నిర్వహిం చి న 24 కొమరం భీమ్ జాతీయ పురస్కార ప్రధాన కార్యక్రమం లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చే సి కార్యక్రమాన్ని ప్రారంభిం చా రు. ఈ కార్యక్రమం లో సినీ న టుడు బాబు మోహన్, ఆసి ఫాబాద్ కొమరం భీమ్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి, సన్మాన గ్రహీత పార్థ సారథి, నక్కరా హుల్ యాదవ్, అరిగేలనాగే శ్వర్ రావు తదితరులు పాల్గొ న్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి

**బెల్లంపల్లి, మార్చి 23(ప్రజాజ్యోతి)** భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవుల 94 వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద్భంగా దాగం రాజారామ్ సిపిఎం పార్టీ తాండూర్ మండల కార్యదర్శి మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజవాదాన్ని గడగడలాడించిన నాటి సామ్రాజ వాదానికి వ్యతిరేకంగా పరాయి పాలనను ఎదిరిస్తూ నవ యవ్వన ప్రాయంలోనే దేశ స్వాతంత్రం, సమానత్వం కోసం నవ్వుతూ ఉరి కంభం ఎక్కి ఉరితాడును ముద్దాడి తమ అమూల్యమైన ప్రాణాలను రుణ ప్రాయంగా దేశం కోసం ప్రాణాలర్పించిన విప్లవకారుడు భగత్ సింగ్ ఢిల్లీ ప్రాంతమంతా విప్లవం వర్ధిల్లాలి అంటూ ఢిల్లీ వీధుల్లో ఎర్రటి పత్రాలు వేద జిమ్మిన భగత్ సింగ్ నేడు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల మధ్య కుల మతాల పేరుతో మంటలు రాజేసి దేశాన్ని విచ్చిన్నం చేసి అశాంతిని నెలకొల్పేందుకు కుట్రలు చేస్తుందని మణిపూర్ రాష్ట్రంలో మతం పేరుతో మంటలు పెట్టి రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చి వేసింది సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం




ఉన్న ఉద్యోగాలకు రక్షణ లేకుండా చేసింది ఉద్యోగం రాక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు దేశ ప్రగతిలో యువతని భాగస్వామ్యం చేసుకోవాల్సిన పాలక ప్రభుత్వాలు నేడు ఆ దిశగా ఆలోచించడం లేదు ఈ వర్ధంతి సభలో పాల్గొన్న నాయకులు దుర్గం నాన్నయ్య, శంకర్, శ్యాంసుందర్, సుమ, సంఘవి, పుష్ప, లక్ష్మి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రైతులకు ఇబ్బందులు కలగకుండా

# దశలవారీగా పానాదీ రోడ్ల నిర్మాణం



**మొదటి పేజీ తరువాయి...**

చైర్మ న్ బి గంగాధర్, స్థానిక నాయ కులు గాలి రవి, పలు సమస్యలు తెలియజేయడంతో బాబు ల్ గావ్, కమలాపూర్ వెళ్లే రో డ్డుకు త్వరలో నిధులు మం జూరు చేయించనున్నట్లు చె ప్పారు. ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్,జిల్లా పశు వైద్యాధికారి బాలిక్ హైమద్, డి. ఇ.రాజేందర్, మాజీ ఎంపీ పీ అబ్దుల్ రజాక్,నాయకులు గాలి రవి, భైంసా మండల బి జెపి అధ్యక్షురాలు సిరం సుష్మా రెడ్డి, స్థానిక నాయకులు తాలో డ్ శ్రీనివాస్, రావుల పోశెట్టి, తుమొల్ల దత్తాత్రి, రవి, కాసరో ల్ల ప్రవీణ్, గాలి రాజు, భీమ్ రావ్ డోంగ్రే, తదితరులు పాల్గొ న్నారు.

# 26న ఉట్నూరు నర్సరీ పండ్ల తోటల వేలం

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 23, (ప్రజా జ్యోతి)** ఐటిడిఏ ఉట్నూరు పరిధిలోని ఉద్యాన నర్సరీ ఉట్నూర్ మా మిడి పండ్ల తోటల వేలం మా ర్చి 26న ఉన్నట్లు ఐటిడిఏ ప్రా జెక్టు అధికారి కుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఉ ట్నూర్ తోటలో బంగినపల్లి, దశేరి తోతాపురి, రసాలు , హి మాయత్, లాంగ్ర వంటి మామి డి హైబ్రిడ్ రకాలు ఉన్నాయని, 2025 పంట కాలానికి ఈ పం డ్ల తోటల వేలం జరుగుతున్న ట్లు తెలిపారు.ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు రూ. 10,000/- (పదివేల రూపాయలు) ధారా వత్తు సొమ్ముతో 26వ తేదీన ఉదయం 10 గంటలకు పాల్గొ నాలని ప్రాజెక్ట్ అధికారి సూచిం చారు. వేలం లో తోటను ద క్కించుకున్నవారు సగం సొ మ్మును వెంటనే చెల్లించాలి అని, మిగతా సొమ్మును వారం రోజుల్లో చెల్లించాలని సూచిం చారు. మొత్తం సొమ్ము చెల్లించి న తర్వాతనే కాయలు కోయ టానికి అనుమతి ఉంటుంది అని స్పష్టం చేశారు.మరిన్ని వివరాలకు ఐటిడిఏ ప్రాజెక్టు ఉద్యాన అధికారి లేదా సంబంధిత నర్సరీ సాంకేతిక అధికా రులను ఫోన్ నంబర్లలో (8897478825, 9441020755) సంప్రదిం చాలని ప్రకటనలో పేర్కొ న్నారు.

# పేదల సంక్షేమానికి పెద్దపీట

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ .. 153 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ






**సిరికొండ మార్చి 23, (ప్రజా జ్యోతి)** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన ప్రతి పేద వాడికి ఇండ్లు అందజేస్తామని ఖానాపూర్ నియోజకవర్గ శాస నసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.ఆదివారం సిరికొండ మండలంలోని రిమ్మ గ్రామంలో 153ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశా రు. ఈ సందర్భంగా శాసన స భ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిత్యం పేదల కోసం పని చేస్తోందని, పేదలను అన్ని రం గాల్లో అభివృద్ధి చేసేందుకు కృ షి చేస్తున్నామని తెలిపారు. ఇళ్ళు లేని నిరుపేద కుటుంబా లకు మొదటి విడతలో ఇందిర మ్మ ఇండ్లను ఇస్తామని ప్రకటిం చారు. ప్రజా ప్రభుత్వం గృహ జ్యోతి పథకం కింద 200 యూ నిట్ల ఉచిత విద్యుత్ ను ప్రతి పేదవాడికి అందిస్తోందని, రూ పాయి 500కే గ్యాస్ అందిస్తా మని వారు పేర్కొన్నారు. పేదో డి సొంతింటి కళలను సాకారం చేసేందుకు రాష్ట్రం ప్రభుత్వం పూనుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుభీర్ తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి 50 లక్షల నిధుల మంజూరు

## ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 23, (ప్రజా జ్యోతి)** ఎన్నో సంవత్సరాలుగా తహ సిల్దార్ కార్యాలయం లేక ఇ బ్బందులు పడుతున్న ప్రజానీ కానికి శుభవార్త ను అందించా రు ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామరావు పటేల్. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ముదో ల్ అసెంబ్లీ నియోజ కవర్గం కుబీర్ తహశీల్దార్ భవన ని ర్మాణానికి 50 లక్షల రూపా యల ఎస్. డి. ఎఫ్.నిధులు మం జూరైనట్లు ఆయన చెప్పా రు. గత కొన్ని సంవత్సరాలుగా కార్యాలయం లేక అక్కడి ఆసు పత్రి గది, ప్రస్తుతం బీసీ హాస్టల్ భవనంలో తహసీల్దార్ కార్యా లయం ఉంది. దీంతో సంవత్స రాల తరబడి ప్రజలు ఇబ్బందు లు పడ్డారు. ప్రస్తుతం కార్యాల యం నిర్మిస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. భవన నిర్మాణానికి నిధులు మంజూ రు కావడంతో కుబీర్ మండల ప్రజలు, బిజెపి నాయకులు, అ ధికారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు చె ప్పారు. మారుమూల మండల మైన కుభీర్ లో భవన నిర్మా ణానికి నిధులు మంజూరు కా వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




# సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం



**కడెం,మార్చి 23 (ప్రజా జ్యోతి):** కడెం మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరమ్మ విగ్రహం వద్ద, కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క,ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్ర పటాలకి క్షీరాభిషేకం చేశారు.అనంతరం ఏఎంసి చైర్మన్ పడిగెల భూషణ్,మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత, అలాగే 42 శాతం బీసీలకు రిజర్వేషన్ బిల్లు శాసనసభలో ఆమోదింపజేసి దేశానికి మార్గం చూపిన సందర్భంగా ప్రజా ప్రభుత్వం కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్,తరి శంకర్,ముస్కు రాజేందర్ రెడ్డి,ఆకుల లచ్చన్న, బొడ్డు గంగన్న,లక్కవత్తుల నారాయణ, జలజ తదితరులు పాల్గొన్నారు.



# వామనాశ్రమ మహా స్వామీజీ రమణ స్వామి ఆశీర్వచనాలు తీసుకున్న ఇచ్చోడ ఆర్యవైశ్యులు

**ఇచ్చోడ రూరల్ మార్చి 23, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రం కన్య కా పరమేశ్వరీ ఆలయం లో నిర్వహించిన వైశ్యుల కుల గు రువు వామనాశ్రమ మహా స్వా మీజీ శ్రీ శ్రీ రమణ స్వామీజీని ఇచ్చోడ మండల ఆర్యవైశ్య సంఘం ఆహ్వానం మేరకు మం డల కేంద్రంలో గల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగి శెట్టి సంతోష్ ఇంట్లో ఏర్పాటు చేసి న కార్యక్రమంలో సంఘం మ హిళా సభ్యులు మంగళ హార తులతో స్వాగతం పలికారు. స్వామీ వారి ఆశీర్వచనాలు ఆర్య వైశ్యులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షు లు, ప్రధాన కార్యదర్శి, కార్య దర్శులు సంఘ సభ్యులు అది లాబాద్ జిల్లా గురు సేవా సమి తి అధ్యక్షుడు పోలార్ వార్ శివ కుమార్ అదిలాబాద్ ప ట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు కొ త్తవార్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# అదిలాబాద్ జిల్లాలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

## విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు

## భగత్ సింగ్ బాటలో ప్రతి ఒక్క యువకుడు నడుచుకోవాలని పిలుపు





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 23, (ప్రజా జ్యోతి)** బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన షాహిద్ భగత్ సిం గ్ వర్ధంతిని ఆదిలాబాద్ జిల్లా లో ఆదివారం ఘనంగా జరు పుకున్నారు. ముఖ్యంగా యు వకులు భగత్ సింగ్ విగ్రహాల కు చిత్రపటాలకు పూలమాల లు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. వివిధ పార్టీల నా యకులు సైతం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు. భగత్ సింగ్ బాటలో నేటి యువత న డుచుకొని, సమస్యల సాధన కోసం పోరాడాలని పిలుపు ని చ్చారు. భగత్ సింగ్ ను ఆద ర్శంగా తీసుకోవాలన్నారు.

### బోరజ్ మండలం లో.....

కొత్తగా ఏర్పడిన బొరజ మండ లం రాంపూర్ (టి) గ్రామం లో లో భగత్ సింగ్, రాజు గురు, సుకదేవ్ ల 94వ వర్ధంతి ని ఘణంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలడవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో సిపి ఎం అదిలాబాద్ ఏరియా కమి టీ కార్యదర్శి కా" లంకా రాఘ వులు భగత్ సింగ్ జీవిత విశే షాలు , బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం గు రిం చి, విప్లవం, సోషలిస్ట్ సిద్దాం తం పట్ల నమ్మకం, మతం వ్య తిరెకత అంశాలు పై మాట్లా డారు. ఈ కార్యక్ర మం లో సీపీ ఎం పార్టీ జిల్లా నాయకులు కా" ఎం గంగన్న, బి.గంగారాం, స్వామి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

### టిఎవిఎస్ ఆద్వర్యంలో...

### భగత్ సింగ్ కి భారత రత్నా ఇవ్వాలి..

### పూసం సచిన్ టిఎవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు

బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా 23 ఏళ్లకే ఉరి కో య్యను ముద్దాడి దేశ స్వాతం త్ర్యం కోసం ప్రాణాలు అర్పిం చిన భగత్ సింగ్ కు కేంద్ర ప్రభు త్వం భారత రత్నా అవార్డు ప్ర కటించాలని తెలంగాణ ఆదివా సీ విద్యార్థి సంఘం (టిఎవిఎ స్) రాష్ట్ర అధ్యక్షులు పూసం సచిన్ డిమాండ్ చేశారు. ఆదివారం భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్ ల 94 వర్ధంతి కార్యక్రమం ఉట్నూర్ మండల కేంద్రం లోని గిరిజన డిగ్రీ కళా శాల హాస్టల్ లో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్బంగా ఆ యన మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాద దాస్య శృంఖ లాల నుండి - భారతదేశాన్ని విముక్తం చేయడానికై 23 ఏళ్ల చిరు ప్రాయంలోనే ప్రాణార్పణ గావించిన అమరవీరుడు షహీ ద్ భగత్ సింగ్ అని, 1931, మార్చి 23న నాటి బ్రిటీష్ పాల కులు భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ లను లాహెూర్ జైలు లో ఉరి తీశారని అన్నారు. పరాయి పాలకులను దేశం నుండి తరిమి కొట్టాలనే ఆకాం క్ష తోనే ఆగిపోకుండా స్వతంత్ర భారతదేశంలో ఎలాంటి విధా నాలు అవలంబిస్తే ప్రజలకు మే లు కలుగుతుందనే విష యంలోనూ సమగ్ర దృక్పథం కలిగిన కొద్దిమంది స్వాతంత్ర్య ఉద్య మకారుల్లో భగత్ సింగ్ ఒకరు అని కొనియాడారు.

నేటి యువత భగత్ సింగ్ అ డుగుజాడల్లో నడిచి కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు స న్నద్ధం కావాలని పిలుపు ని చ్చారు. ఈ కార్యక్రమం లో సం ఘం రాష్ట్ర కార్యదర్శి ఆత్రం తనుష్, జిల్లా అధ్యక్షులు ఉ యిక విష్ణు, ఉపాధ్యక్షులు కో వాసునీల్ విద్యార్థులు మురళి, నవీన్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

### మతోన్మాదానికి, సామ్రాజ్య వా ధానికి వ్యతిరేకంగా కామ్రేడ్ భ గత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం.. పిడిఎస్ యు, పివైఎల్

భారత విప్లవ వేగుచుక్కలు కామ్రేడ్ భగత్ సింగ్, సుఖ్ దేవ్ రాజగురుల 94వ వర్ధంతి సం దర్భంగా అదిలాబాద్ జిల్లా కేం ద్రంలో భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి, పిడిఎస్ యు, పి వై ఎల్ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం వినోద్ మాట్లాడుతూ బ్రిటిష్ వలస సామ్రాజ్యవాదానికి వ్యతిరే కంగా సమరశీల స్వాతంత్ర యోధుడుగా 'ఇంక్విలాబ్' అం టే గుర్తుకు వచ్చే పేరు షాహిద్ భగత్ సింగ్ అని, గద్దర్ వీరుల స్ఫూర్తితో రాజీ, కుమ్మక్కు, ఊగిసలాట లేని వర్గ దృక్పథం తో కూడిన ఖచ్చితమైన పోరా ట వైఖరితో చిరునవ్వుతో ఉరి కంబాన్ని ముద్దాడిన త్యాగశీలి షహీద్ భగత్ సింగ్ అని కొని యాడారు. రష్యా అక్టోబర్ సో షలిస్టు విప్లవ ప్రేరణతో భారత ప్రజల విముక్తి మార్గం పై స్పష్ట మైన,శాస్త్రీయమైన దృక్పథా న్ని అనుసరించిన సోషలిస్టు విప్లవ నాయకుడు భగత్ సిం గ్ అని అన్నారు. అసమానత లు లేని, కుల, మతాలు లేని భారత నవ సమాజం కోసం భ గత్ సింగ్ రచనలు పదునైన మార్గదర్శకాలు గా నిలి చాయ ని పేర్కొన్నారు. భారత చరిత్ర లో యువకులకు విద్యార్థులకు అశేష పీడత ప్రజానీకానికి ని రంతరం, విప్లవ ఉత్తేజ ప్రేరణ కలిగించే విప్లవ ఐకాన్ భగత్ సింగ్ అని కొనియాడారు. 193 1 మార్చి 23 తారీకున బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వం సోష లిస్టు విప్లవకారులైన భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు లను లాహెూర్ లో ఉరితీసి నే టికీ 94 సంవత్సరాలు అవు తున్నదని అన్నారు.బ్రిటిష్ సామ్రాజ్యవాద వలస పరిపా లనతో సహా దేశంలో జరిగే భూస్వామ్య ,పెట్టుబడిదారీ దోపిడిని నిర్మూలించినప్పుడే అన్ని రకాల పీడనలకు అంతం ప లికినప్పుడే భారత ప్రజలకు నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని, దోపిడి అసమానతలు లేని సో షలిస్టు రాజ్యమే తన విప్లవ ల క్ష్యమని ప్రకటించిన షాహిద్ భగత్ సింగ్ సుఖ్ దేవ్ రాజ్ గురుల విప్లవ స్ఫూర్తిని కొన సాగించడమే అమరవీరులకు నిజమైన నివాళులు అర్పించ డం అవుతుందని కొనియా డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏఐ కెఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొడప సురేష్, పి వై ఎల్ నా యకులు శ్రీకాంత్, ప్రసాద్, పి డిఎస్ యు జిల్లా అధ్యక్షులు సి డాం సాయికుమార్, జిల్లా నా యకులు కడప ఉదయ్, కిర ణ్, తరుణ్, కొడతాం రాము, తుకారాం తదితరులు పాల్గొ న్నారు.

### తుడుందెబ్బ ఆధ్వర్యంలో....

అదిలాబాద్ జిల్లా మావల మండలం కొమరం భీం కాల నీలో ఆదివాసి హక్కుల పోరా ట సమితి (తుడుందెబ్బ) మా వల మండల కమిటీ ఆధ్వర్యం లో భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ లకు ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సం దర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ మాట్లా డుతూ బ్రిటిష్ వలస సామ్రా జ్యవాదానికి వ్యతిరేకంగా స మరశీల స్వతంత్ర యోధుడు గా 'ఇంక్విలాబ్' అంటే గుర్తుకు వచ్చే పేరు షాహిద్ భగత్ సిం గ్, గద్దర్ వీరుల స్ఫూర్తితో రా జీ, కుమ్మక్కు, ఊగిసలాట లే ని వర్గ దృక్పథంతో కూడిన ఖ చ్చితమైన పోరాట వైఖరితో చి రునవ్వుతో ఉరి కంబాన్ని ము ద్దాడిన త్యాగశీలి షహీద్ భగ త్ సింగ్ అని కొనియాడారు. రష్యా అక్టోబర్ సోషలిస్టు విప్ల వ ప్రేరణతో భారత ప్రజల వి ముక్తి మార్గం పై స్పష్టమైన శా స్త్రీయమైన దృక్పథాన్ని అను సరించిన సోషలిస్టు విప్లవ నా యకుడు భగత్ సింగ్ అస మా నతలు లేని కుల మతాలు లే ని భారత నవ సమాజం కోసం భగత్ సింగ్ రచనలు పదునైన మార్గదర్శకాలు అని కొనియా డారు. భారత చరిత్రలో యువ కులకు, విద్యార్థులకు అశేష పీ డత ప్రజానీకానికి, నిరంతరం విప్లవ ఉత్తేజ ప్రేరణ కలిగించే విప్లవ ఐకాన్ భగత్ సింగ్ అని అన్నారు.1931 మార్చి 23 తారీకున బ్రిటిష్ సామ్రాజ్య వా ద ప్రభుత్వం సోషలిస్టు విప్లవ కారులైన భగత్ సింగ్ సుఖ్ దే వ్ రాజ్ గురు లను లాహెూర్ లో ఉరితీసి నేటికీ 94 సంవత్స రాలు అవుతున్నదని అన్నా రు.బ్రిటిష్ సామ్రాజ్యవాద వల స పరిపాలనతో సహా దేశంలో జరిగే భూస్వామ్య, పెట్టుబడి దారీ దోపిడి ని నిర్మూలించిన ప్పుడే అన్ని రకాల పీడనలకు అంతం పలికినప్పుడే భారత ప్రజలకు నిజమైన స్వేచ్ఛ లభి స్తుందని, దోపిడి అసమానత లు లేని సోషలిస్టు రాజ్యమే త న విప్లవ లక్ష్యమని ప్రకటించిన షాహిద్ భగత్ సింగ్ సుఖ్ దేవ్ రాజ్ గురుల విప్లవ స్ఫూర్తిని కొనసాగించడమే అమర వీరు లకు నిజమైన నివాళులు అ ర్పించడం అవుతుందని కొని యాడారు. ఈ కార్యక్రమంలో గోడం గణేష్ తుడుందెబ్బ రా ష్ట్ర కో కన్వీనర్ తో పాటు వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యద ర్శి, గోడం రేణుక మహిళా సం ఘం జిల్లా అధ్యక్షురాలు, ఉయిక ఇందిర మహిళా సం ఘం జిల్లా ఉపాధ్యక్షురాలు,ఆత్రం గణపతి డివిజన్ ఉపా ధ్యక్షులు, వెడమ ముకుంద రా వు మావల మండల అధ్యక్షు డు, చహకటి సురేష్, తోడసం ప్రకాష్, కుమ్ర గోవిందరావు త దితరులు పాల్గొన్నారు.

